# <u>పత్రికా ప్రకటన</u>

తేది.27.12.2017.

## మోటరు మరియు బ్యాటరీ దొంగిలించిన ఇద్దరు నిందితులు అరెస్ట్

### *సుమారు రూ.10 వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ది.27.12.2017న వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి యమ్.కె బేగ్ మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితులు రాత్రిసమయంలో పోలాల్లో అమర్చిన మోటర్లను మరియు రోడ్డు ప్రక్కల పార్క్ చేసిన వాహనాల బ్యాటరీలను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ.10 వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

చిత్తూరు జిల్లా పిచ్చుటూరు గ్రామానికి చెందిన చెన్నపట్నం తంగరాజు (32), విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన పట్నాల రాయకృష్ణ (34) (పాత నేరస్తుడు) వీరిద్దరు స్నేహితులు వీరు గత కొంతకాలంగా విజయవాడ వచ్చి లెనిన్‌సెంటర్ వద ఉంటూ కూలిపనులు చేస్తూ వీరికి ఉన్నటువంటి చెడు వ్యసనాలకు తేలికగా డబ్బులు సంపాదించాలని వీరు సంపాదించిన సంపాదన వీరి వ్యసనాలకు సరిపోక చిన్న చిన్న దొంగతనాలు చేయడం ప్రారంబించినారు. ఈ క్రమంలో సుమారు 7 నెల క్రితం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలాల్లో అమర్చిన మోటరును ఇద్దరు కలసి దొంగిలించారు మరలా ఇప్పటిక నాలుగు రోజుల క్రితం సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో గాంధీనగర్ రోడ్‌క్రాస్ బిల్డింగ్ రోడ్డు ప్రక్కన పార్క్ చేసిన వ్యాన్‌కు ఉన్నటువంటి బ్యాటరీని దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.27.12.17న వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి యమ్.కె బేగ్ మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల సమీపంలో అనుమానంగా ఉన్న ఇద్దరి సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, <u>**వారి వద్ద నుండి సుమారు రూ.10 వేల విలువైన మోటరు మరియు బ్యాటరీని స్వాధీనం చేసుకోవడం జరిగింది.**</u>

--xx--